# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన కర్తవ్యం..

### -గడపగడపకు లంపకలోవలో "ఎమ్మెల్యే పర్వత"



**ప్రత్తిపాడు,మేజర్‌న్యూస్ :** సంపూర్ణంగా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం తాను కర్తవ్యం భావించి తాను నమ్మిన ప్రజలకు న్యాయం చేయాలి అనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నానని ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలోని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పర్యటించారు. గ్రామంలో ప్రజలకుఅందే సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ అన్ని పథకాలు వర్తింపయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే నవరత్నాలు ఇతర సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని గ్రామ వాలంటీర్లకు సచివాలయ సిబ్బందికి అధికారులను ఆదేశించారు. ఇటువంటి పథకం ప్రజలకు అర్హులుగా ఉన్నప్పటికీ గుర్తించకపోతే తమ దృష్టిలో

- తరువాయి 2లో..

15వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామారాజు జిల్లా
శుక్రవారం,23 సెప్టెంబర్ 2022 8పేజీలు

## రెండో దశ మనబడి-నాడు నేడు పనులు

# వేగవంతం చేయాలి..





### - జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లాలో పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చేపట్టిన రెండో దశ మనబడి-నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మన బడి-నాడు నేడు రెండో దశ పనులకు సంబంధించి అదనపు తరగతిగదుల నిర్మాణ పనులు, జగనన్న విద్యా కానుక, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు-విద్యా సూచికలు, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన తదితర అంశాలపై గురువారం మధ్యాహ్నం అమరావతి నుంచి రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రత్యేక కార్యదర్శి బి.రాజశేఖర్, పాఠశాల విద్యా శాఖ కమిషనర్ సురేష్ కుమార్, మౌలిక సదుపాయాల కల్పన ప్రత్యేక కమిషనర్ కాటమనేని భాస్కర్..అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానం ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి కలెక్టరు డా. కృతికా శుక్లా.. విద్యా, సమగ్ర శిక్ష, ఏపీడబ్ల్యూఐడిసి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి

- తరువాయి 2లో..

## హెల్త్ యూనివర్సిటీకి

# ఎన్టీఆర్ పేరు తొలగింపు దుర్మార్గం

### - చిక్కాల & కొండబాబు



**కాకినాడ,మేజర్‌న్యూస్:**వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్.టి.ఆర్ పేరును తొలగించి వై.ఎస్.ఆర్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ కాకినాడసిటీమాజీశాసనసభ్యులువనమాడి కొండబాబు ఆద్వర్యంలో కాకినాడ జిల్లా పరిషత్ సెంటర్ నందుచిక్కాలరామచంద్రరావు,వనమాడి కొండబాబు, పేరాబతుల రాజశేఖర్ తెలుగుదేశం పార్టీ నాయకులు NTR విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం జి.ఓ కాపీలనుతగలబెట్టినిరసనకార్యక్రమం చేపట్టారు .చిక్కాలరామచంద్రరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు చేయడమనేది జగన్ రెడ్డి గారి పేర్ల పిచ్చికి పరాకాష్టని, దుర్మార్గమైన చర్యని అసలు ఎన్టీఆర్‌హెల్త్ యూనివర్సిటీకి రాజశేఖర్ రెడ్డికి ఉన్న సంబంధం ఏమిటిని 1986 సంవత్సరంలో ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీఆర్ గారు వైద్య విద్యకి ఒక ప్రత్యేక యూనివర్సిటీ ఉండాలని హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందిని, యూనివర్సిటీ హెల్త్‌సైన్స్‌గానామకరణం చేసి ఎన్టీఆర్ గారి చొరవతో వైద్య విద్యకు యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే, 1998లో ఆనాటి ప్రభుత్వం ఎన్టీఆర్ హెల్త్ సైన్స్‌గా నామకరణం చేయడం జరిగిందిని, కానీ ఈనాడు అత్యంత దుర్మాగంగా తెలుగు జాతి అత్యంత అభిమానించే ఎన్టీఆర్

- తరువాయి 2లో..



## పేదలను నిరాశ్రయలను చేస్తున్న

# వైసిపి ప్రభుత్వం

### అయోధ్య నగర్ పేద ప్రజలకు న్యాయం చెయ్యాలి - కొండబాబు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** గత కొన్ని దశాబ్దాలుగా కాకినాడ అయోధ్య నగర్లోపూరిగుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేద ప్రజల పాకలను తెల్లవారు జామున అతి దారుణంగా కనీసం వారికి పునరావాసం కూడా కల్పించకుండా పోలీస్ బలగాలతో బలవంతంగా ఖాళీ చేయించడం దారుణమని కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు అన్నారు.సంఘటనాస్థలానికి చేరుకునిబాదిత కుటుంబాలను కొండబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ అయోధ్య నగర్లో పూరి గుడిసెలు వేసుకొని

- తరువాయి 2లో..

## తెలుగుదేశం వైసిపి ప్రభుత్వాలు రాష్ట్రాన్ని ఏ విధంగా

# అభివృద్ధి చెయ్యలేదు..

### జాతీయ కార్యదర్శి రాష్ట్రపార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ సునీల్ దియోధర్





**ప్రత్తిపాడు,మేజర్‌న్యూస్:**తెలుగుదేశం వైసిపి ప్రభుత్వాలు రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చెయ్యలేదు బిజేపిజాతీయ కార్యదర్శి రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ సునీల్ దియోధర్ విమర్శించారు.భారతీయ జనతా పార్టీ ప్రజా పోరు యాత్రలో భాగంగా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలోకాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరు

- తరువాయి 2లో..



## వాలంటీర్లపై

# చర్యలు తీసుకోవాలి

### -అక్రమ గ్రావెల్ తవ్వకాలు ఆపండి
### -తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**బిక్కవోలు,మేజర్‌న్యూస్ :** బిక్కవోలు మండలం బిక్కవోలు తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశములను ఉల్లంఘిస్తూ గ్రామాలలో ఆధార్‌కార్డులుకలెక్ట్‌చేయడంకానీ,ఓటర్‌నమోదు కార్యక్రమం కానీ ఇంటిఇంటికితిరిగిఎన్నికలకుసంబంధించినకార్యక్రమాలు వాలంటీర్లు చేపట్టడం జరుగుతుందని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ ఎలక్టోరల్ అధికారికి పిర్యాదు చేస్తూ వాటి నకలును, బలభద్రపురంలో ప్రభుత్వ భూమిలో అక్రమ గ్రావెల్ త్రవ్వకాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫిర్యాదులను బిక్కవోలు తహసీల్దార్‌కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

- తరువాయి 2లో..

# ఎన్టీఆర్ పేరు తొలగింపై నిరసనలు



అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు చేయడమనేది జగన్మోహన్ రెడ్డి పిచ్చికి పరాకాష్ట, దుర్మార్గమైన చర్యాని రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి దొక్కానాథ్ బాబు మండిపడ్డారు. మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు దంతులూరి శ్రీను రాజు, గూడాల ఫణి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసారు. కార్యక్రమంలో దొక్కానాథ్ బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు చేయడమనేది జగన్మోహన్ రెడ్డి పిచ్చికి పరాకాష్ట, దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి రాజశేఖర్ రెడ్డి ఉన్న సంబంధం ఏమిటి? 1986 సంవత్సరం లో ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీఆర్ వైద్య విద్య కి ఒక ప్రత్యేక యూనివర్సిటీ ఉండాలని హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూనివర్సిటీ హెల్త్ సైన్స్ గా నామకరణం చేసి ఎన్టీఆర్ చొరవతో వైద్య విద్యకు ఒక ప్రత్యేకమైన వ్యవస్థ ఉండాలి ఉన్న యూనివర్సిటీలలో వైద్య విద్యను కలపరాదని యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఎన్టీఆర్ హెల్త్ సైన్స్‌గా నామకరణం చేయడం జరిగింది.

అత్యంత దుర్మార్గంగా తెలుగు జాతి అత్యంత అభిమానించే ఎన్టీఆర్ పేరును జగన్మోహన్ రెడ్డి తొలగించడం దుర్మార్గపు చర్యన్నారు. మీరు ఏదైనా ఒక కొత్త యూనివర్సిటీ స్థాపించి లేదా ఒక కొత్త సంస్థను స్థాపించి దానికి మీరు వైస్సార్ పేరు పెట్టుకుంటే ఎవరికి ఏ అభ్యంతరం లేదు కానీ ఎన్టీఆర్ పేరు తొలగించడం తెలుగు జాతిని అవమానించడమే అందులో ఎటువంటి సందేహంలేదు. ఇప్పటికే ఒక నాయకుడు రాజీనామా ప్రకటించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ, మాజీ సొసైటీ అధ్యక్షులు గణపతి వీరరాఘవులు, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అను రాజేశ్వరి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దువ్వూరి సురేష్, జిల్లా మీడియా అయ్యగారి సూరిబాబు, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చిన్నం బాల విజయరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగా బత్తుల వెంకట సుబ్బారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ కార్యవర్గ సభ్యులు పెదపూడి శ్రీనివాసరావు, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య, టి ఎన్ టి సి అధ్యక్షులు మట్టపర్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు గంగుమళ్ళ వీరభద్రం, ఎమ్‌పిటిసి పబ్బినీడి రాంబాబు, సర్పంచ్ జల్లి బాలరాజు, మట్టా నాగేంద్ర, మాచవరం గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు దొమ్మేటి శ్యామ్, నేదురూరు నాగేశ్వరరావు, సుంకర గణపతి రావు, ఆకుల సూరిబాబు, రవణం రాము, పెట్టా కృష్ణ, గుత్తుల నాగరాజు, గుబ్బల శ్రీనివాసరావు, తిరుమనాదం హనుమంతరావు, యర్రంశెట్టి వీరభద్రరావు, కమిడి వీర వెంకట సత్యనారాయణ, దొమ్మేటి సురేష్, మంద రాజేష్, ఉందుర్తి పరంజ్యోతి, కత్తుల బాబులు దొమ్మేటి బాబు ప్రసాద్, చిక్కంపల్లంరాజు, పెట్టా కృష్ణ కిషోర్, యాగన రాము, మంద రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో 'నాడు నేడు' పనులకు భూమి పూజ



రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం మండలం పరిధిలోని పలు గ్రామాల్లో నాడు-నేడు పనులకు గురువారం శంకుస్థాపనలు చేశారు. రంపచోడవరం మండలం ఇమ్మిడివరం, గోగుమిల్లి, పందిరిమామిడి, చిన్న బీరంపల్లి పాఠశాలల్లో నాడు నేడు పనులకు ఎంపీపీ బందం శ్రీదేవి, జడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి శంకుస్థాపనలు చేసారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పాఠశాలలను ఏమి అభివృద్ధి చేయలేదన్నారు.

కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారు అని పేర్కొన్నారు. పిల్లలకు జగనన్న విద్య కానుకగా బట్టలు, బుక్స్, బ్యాగ్, షూస్, అమ్మఒడి ఇస్తున్నారు అని పేర్కొన్నారు. నాడు నేడు పనుల్లో నాణ్యత లేకపోతే సహించేది లేదన్నారు. అనంతరం పందిరిమామిడి గ్రామంలో సి.సి రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, పండా కుమారి, ఎంపీటీసీలు బచ్చుల మంగయమ్మ, ముచ్చిక సాయి బాబా, వంశీ కుంజం, సర్పంచులు చిలకల విజయశాంతి, కారం స్వామిదొర, వైస్సార్సీపీ నాయకులు పండా రామకృష్ణ, బొబ్బా శేఖర్, పిఎంసి చైర్మన్లు,కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గురువులను నిత్యము స్మరించుకోవాలి : రాచూరి



కాకినాడ, మేజర్ న్యూస్ : మధ్వపరంపరలో వచ్చిన యతివరేణ్యులను స్మరించుకుంటూ కాకినాడ మధ్వసభ ఆధ్వర్యంలో గురువారం ఉదయం బ్రాహ్మణ సమారాధన ఘనంగా జరిగింది. తొలుత కమిటీ అధ్యక్షులు రాచూరి రాఘవేంద్ర స్వామి దంపతులు ప్రత్యేక సంకల్ప కార్యక్రమంతో గురువుల స్మరణా కార్యక్రమం నిర్వహించగా కమిటీ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రార్ధనా పూర్వక నమస్కారాలను అర్పించారు. కమిటీ కార్యదర్శి కోపెల్ల శేషగిరి రావు మాట్లాడుతూ యతివరేణ్యుల సంస్మరణనిమిత్తం పక్షమాసంలో ద్వాదశినాడు విశేషంగా కార్యక్రమాలను నిర్వహించాలన్న ఆచార్యుల సూచనమేరకు రాచూరి రాఘవేంద్ర స్వామి సహకారంతో ఈ విశేష బ్రాహ్మణ సమారాధన కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. మాధ్వగృహస్తులందరూ ఈ ఈ కార్యక్రమంలో పాల్గొని గురువుల అనుగ్రహాన్ని పొందారు. కమిటీ అధ్యక్షులు రాచూరి రాఘవేంద్రస్వామి మాట్లాడుతూ ఈ నెల 26నుండి మధ్వసభలో దసరాల సందర్భంగా విశేష కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 4 గం॥ నుండి సుమధ్వవిజయ గ్రంధ పారాయణం 5 గంటల నుండి జర్నలిస్టు పరశురామ్ యాతగిరి చే శ్రీనివాస కళ్యాణ ప్రవచనం, 6 గంటల నుండి మధ్వసభ ఆచార్ పరశురామ్ చే కుంకుమ పూజ కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రేమ్‌కుమార్ దుమాల్‌రావు అచ్యుత రావు, రాచూరి శేషగిరిరావు, రామ్మూర్తి, డా.సుసర్లరమణ, సుసర్ల చలపతి, ఉదయగిరి శేషగిరిరావు, రాచూరి సాయితోపాటు మహిళా సభ్యులు కూడా పాల్గొన్నారు. ?

# ఇలా అయితే రోగాలు రావా

**వాడపల్లిలో ముంపుకు గురైన ఇల్లులు**



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న వాడపల్లిలో కొంత మంది గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు. వర్షం వస్తే చాలు పరిసరాలు ముంపు బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలయ పార్కింగ్ చెంతన ఉన్న గృహాలు ఓ మాధురి వర్షం వస్తే గృహాలు నీట మునిగి పోతున్నాయి. పచ్చని నాచు పేరుకుపోయి రోగాల బారిన పడుతున్నారు. అసలే మండలంలో డెంగు వంటి జ్వరాలతో మంచాల బారిన పడుతున్నారు. ఈ గ్రామంలో కూడా వ్యాధులు ప్రబలే సూచనలు ఉండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పార్కింగ్ పరిసరాలలో వర్షం కురిస్తే చాలు నీళ్లు ఇళ్లల్లో చేరి నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, విద్యా విభాగం ఆధ్వర్యంలో అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను గురువారం నిర్వహించారు. మానవతా విలువలను అభివృద్ధి పరుచుటకు "మమకారముల పెన్నిధి మాతృమూర్తి కృతజ్ఞత అను అంశంపై అన్ని తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీ లను హెచ్ఎం బీర హనుమంతరావు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 228 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థల ప్రతినిధులు అడపా రాంబాబు, అరిగెల ప్రసాద్,.రాఘవులు,.రామలింగేశ్వరరావులు పాల్గొన్నారు.

## హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలి...



కొత్తపేట, మేజర్ న్యూస్ : తెలుగుజాతి గర్వించదగ్గ యుగపురుషుడు ఎన్టీఆర్ పేరును హెల్త్ యూనివర్సిటీకి తొలగించడం తొందరపాటు చర్యయని రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. విజయవాడలో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును వైయస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయంగా ప్రభుత్వం మార్పు చేయడాన్ని నిరసిస్తూ కొత్తపేటలో బండారు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలన అంటే బటన్ నొక్కడం,పేర్లు మార్చడం మాత్రమేనని వైసీపీ నేతలు అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పాలన చేతకాక వివాదాలు సృష్టించడమే వైసీపీ నేతలు పనిగా పెట్టుకున్నారని, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం అందులో భాగమేనని అన్నారు. పేరు మార్పుపై ఈ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాకముందే చేసిన తప్పును సవరించుకొని ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని బండారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాస్, సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు,జిల్లా టిడిపి కార్యదర్శి యెల్లమిల్లి జగన్మోహన్ రావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కముజు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు మిద్దె ఆదినారాయణ, విళ్ళ మారుతి ప్రసాద్, గుబ్బల మూర్తి, ముత్యాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలతో...అయోధ్యనగర్‌లో ఆక్రమణల తొలగింపు





కాకినాడ, మేజర్ న్యూస్ : హైకోర్టు ఆదేశాలతో కాకినాడ అయోధ్యనగర్ లోని అక్రమణలను గురువారం తొలగించారు. నగరపాలక సంస్థ, పోలీస్,రెవిన్యూ, విద్యుత్, అగ్నిమాపక శాఖల సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆక్రమణల తొలగింపు ప్రక్రియ పూర్తిచేశారు . కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కే. రమేష్ ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. అయోధ్య నగర్ ప్రాంతంలో ఒక ప్రైవేట్ లేఅవుట్ కు సంబంధించి సుమారు 1400 చదరపు గజాల స్థలాన్ని కాకినాడ కార్పొరేషన్ కు సామాజిక స్థలంగా ఇచ్చారు. ఆ సామాజిక స్థలాన్ని సుమారు 34 మంది ఆక్రమించి స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. దీనిపై 2016 నుంచి న్యాయస్థానంలో కేసు నడుస్తోంది. వీరిని ఖాళీ చేయించాలని గతంలోనే న్యాయస్థానం ఆదేశించింది. దీంతో అక్కడ నివసిస్తున్న వారందరికీ ప్రత్యామ్నాయంగా కొమరగిరి లేఔట్ లో స్థలాలు కూడా కేటాయించారు. ఈ నేపథ్యంలో అయోధ్య నగర్ ప్రాంతాల్లోని కాలనీవాసులు ఆక్రమణలను తొలగించాల్సిందిగా న్యాయస్థానాన్ని మరోసారి ఆశ్రయించడంతో హైకోర్టు తాజాగా ఆదేశాలు ఇచ్చింది. ఇదే విషయాన్ని నగరపాలక సంస్థ యంత్రాంగం ఆక్రమణదారులకు ముందుగానే సమాచారం ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు పోలీస్ బందోబస్తు మధ్య గురువారం ఉదయం ఆక్రమణ తొలగింపు ప్రక్రియ చేపట్టారు. ఆక్రమణదారులు కూడా సహకరించి తమ తమ సామాన్లను తీసుకొని ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లారు. ఆక్రమణదారులు సామాన్లను తీసుకువెళ్లాక అక్కడ ఉన్న కట్టడాలను జెసిబి సహాయంతో కూల్చివేసారు. ఈ సందర్భంగా కమిషనర్ కే. రమేష్ విలేకరులతో మాట్లాడుతూ అయోధ్య నగర్ ప్రాంతంలో సుమారు 34 మంది లేఅవుట్ ఓపెన్ స్పేస్ లో చాలా కాలంగా నివసిస్తున్నారని చెప్పారు. కోర్టు ఆదేశాల మేరకు వీరందరినీ ఖాళీ చేయించినట్లు స్పష్టం చేశారు. లేఅవుట్ ఓపెన్ స్పేస్లలో ఆక్రమణలు తొలగించాల్సిందిగా వచ్చిన ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నామన్నారు. ఆక్రమణదారులకు నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకంలో కొమరగిరి లేఔట్ లో ఇళ్ల స్థలాలు కూడా కేటాయించామన్నారు. ఆక్రమణల తొలగింపు ప్రక్రియకు పోలీస్ శాఖతో పాటు ఇతర విభాగాలు కూడా సహకారం అందించాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ భీమారావు, తహసిల్దార్ వై హెచ్ ఎస్ సతీష్, డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాస్, ఏసీపి నాగశాస్త్రులు, ఎం హెచ్ వో డాక్టర్ పృద్వి చరణ్, విద్యుత్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# మీ సేవలద్వారా రోటరీ గౌరవాన్ని పెంచండి : డా॥ టి.వి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆపదలోవున్న రోగి బంధువులు వచ్చిన సమయంలో వివరాలు తెలుసుకుని సకాలంలో రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడడంలో మీ సేవలు కొనియాడ దగినదని రోటరీ బ్లడ్‌బ్యాంక్ చైర్మన్ కుసుమా హాస్పటల్స్ అధినేత డా॥ టి.వి.బాలకృష్ణ అన్నారు. రోటరీ బ్లడ్ బ్యాంక్‌లో సిబ్బందిని ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రత్యేకసమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ సేవల ద్వారా రోటరీకి మరియు బ్లడ్ బ్యాంక్‌కి పేరుతెచ్చేవిధంగా అంకిత భావంతో పనిచేయాల్సిందిగా సూచించారు.

బ్లడ్ బ్యాంక్ అభివృద్ధిలో మీ పాత్ర ప్రధాన భూమిక వహిస్తుందని అందువల్లే బ్లడ్ బ్యాంక్ విస్తరణకు అవసరమైన కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నామన్నారు. రేయింబవళ్ళు సిబ్బంది పరస్పర అవగాహనతో సేవలు అందించడంలో ఎటువంటి అశ్రద్ధకు అవకాశం ఇవ్వద్దని ఆయన కోరారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ అంటే రోటరీ డిస్ట్రిక్ట్‌లోనే ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉందని దానిని నిలబెట్టడానికి కమిటీ నిరవంతరం కృషిచేస్తోందని అందుకు మీ సహాయ సహకారాలు ఎంతో అవసరమన్నారు. సిబ్బంది ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కమిటీ ప్రత్యేక దృష్టిసారిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి చార్యినారవర్మ, బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా॥ కామరాజుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




# పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలి



**-సి.పి.ఎం.పార్టీ డిమాండ్**

**విఆర్ పురం, మేజర్ న్యూస్ :** ఆర్ & ఆర్ పునరావాస కాలనీలలో నిర్వాసితులకు కల్పించాల్సిన మౌలిక సౌకర్యాలు సదుపాయాలులేకుండా పూర్తిస్థాయిలో ఇళ్ళు నిర్మించకుండా అధికారులు గ్రామసభలను నిర్వహించి వెళ్లిపోవాలని చెప్పటం సరైనది కాదని సి.పి.ఎం.పార్టీ జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్న బాబు ఆరోపించారు. గురువారం మండల కేంద్రం రేఖపల్లిలోని బోప్పెన బీమయ్యా భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు కేటాయించిన పునరావాసం కేంద్రాల్లో ఇళ్ళ నిర్మాణాలు మౌళిక సౌకర్యాలు కల్పించకుండా అధికారులు నిర్వాశిత గ్రామాల్లో ఖాళీ చేసి వెళ్ళి పోవాలని చెప్పడం సరైనది కాదని చట్టంలో చెప్పిన విధంగా 26 రాకాల మౌలిక వసతులు కల్పించాల్సి ఉన్నా అట్టి పనులు పూర్తి చేయకుండా ఉన్న పలంగా తరలి వెళ్లాలని అధికారులు చెప్పడం సరైన విధానం కాదని గతంలో గిరిజన నిర్వాసితులకు 6 లక్షల.86 వేలు .గిరిజనేతర నిర్వాసితులకు 6.లక్షల 36 వేలు ఇచ్చిన ప్యాకేజీకి అదనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా మిగతా ప్యాకేజీ సొమ్ములు ఇచ్చిన తర్వాతనే నిర్వాసితులను ఇక్కడ నుండి తరలించాలని అన్నారు. గతంలో రైతుల భూములకు లక్షా పదిహేను వేల రూపాయలు ఇచ్చారో అట్టి భూములకుఐదు లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి హామీ ప్రకారం ఐదు లక్షలు పరిహారం నిర్వాసిత రైతులకు ఇచ్చిన తరువాతే ఇక్కడ నుండి తరలించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఇక్కడ ఏదైతే సదుపాయాలు ఉన్నాయో అన్ని అక్కడ నిర్మాణలు జరిపి హెల్త్, అంగన్వాడీ, గుడి, బడి, విద్యుత్, త్రాగునీరు, సాగునీరు, స్మశాన వాటిక, డ్రైనేజ్, ఇలా అన్ని సౌకర్యాలు చూపకుండా ఖాళీచేయాలని గ్రామ సభలు పెట్టి ఒత్తిడి చేయడం అపాలని సి.పి.ఎం.డిమాండ్ చేశారు. ఇంకా కొన్ని గ్రామాలకు ఆర్ & ఆర్ ప్యాకేజీ పెండింగ్ ఉన్నదని ఇవన్నీ ఇవ్వకుండా తరలించడం ఏమిటని ప్రశ్నించారు. ఈసమావేశంలో. ఎం.పీ.పీ. కారం లక్ష్మి, మాజీ ఎం.పీ.పీ. సున్నం నాగమ్మ, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోషకుమార్, మాజీ ఎం.పి.టి.సి. సున్నం పార్వతి, పంకు సత్తిబాబు, వడ్లది రమేష్, గుండిపూడి లక్ష్మణరావు, పులి బొజ్జి, కాంతారావు, పులి కన్నయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలుడు అదృశ్యం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కుటుంబ సభ్యులు మందలించారని ఆత్రేయపురం గ్రామానికి చెందిన ఒక బాలుడు అదశ్యమైన ఘటనపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ప్రకారం ఈ నెల 15వ తేదీన గ్రామానికి చెందిన వెలగదుర్తి జ్యోతి సాయిని కుటుంబ సభ్యులు స్కూలుకు వెళ్లకుండా అల్లరి చిల్లరగా ఎందుకు తిరుగుతున్నావు అంటూ మందలించడంతో కోపంతో అలిగి ఇంటి నుండి వెళ్లిపోయాడు. దీంతో బంధువుల ఇంటి వద్ద పరిసర ప్రాంతాలు గాలించినప్పటికీ ఆచూకీ లభ్యం కాకపోవడంతో బాలుడు పెదనాన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్ఐ సిహెచ్ సుధాకర్ తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం



గోకవరం, మేజర్ న్యూస్ : గోకవరంలో తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం అద్భుతంగా జరిగింది. జగ్గంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరితో పాటు అనేకమంది సమావేశానికి వచ్చారు. గోకవరం మండలంలో టీడీపీ కేడర్ లో వివిధ పదవులు పొందిన వారికి పూలమాలలు వేసి, శాలువతో సత్కరించి, సర్టిఫికెట్ బహుకరించారు. సుమారు 550 మందికి సర్టిఫికెట్ ల ప్రధానం జరిగింది. గోకవరం గోపి కృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సుమారు 800 మంది వరకు హాజరయ్యారు.

రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, దౌర్జన్యం, అక్రమాలు పై టీడీపీ నాయకులు ప్రశ్నించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి వైఎస్సార్ పేరు పెట్టడం పై తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాష్ట్రం నాశనం అయిపోతు ందని, కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వెంకన్న హుండీ ఆదాయం రూ.48 లక్షలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 27 రోజుల కాలానికి రూ 48.37.141 లక్షలు, బంగారం 21 గ్రాములు, వెండి 568 గ్రాములు, పలు దేశాల విదేశీ కరెన్సీ నోట్లు కానుకలుగా సమర్పించారని, కాగా క్షేత్రపాలకుడు విశ్వేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.1.05.848 లక్షలు సమకూరింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణ రాజు, అసిస్టెంట్ కమిషనర్ సింగం రాధ, ఈవోలు ప్రసాద్ రాజు, సిహెచ్ సత్యనారాయణ, కమిటీ సభ్యులు సిబ్బంది ఉన్నారు.

# పచ్చని వరి పంట ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి..

**-వరి పంట ధ్వంసం చేయడంతో రైతుల ఆవేదన..**



**ప్రత్తిపాడు, మేజర్‌న్యూస్ :** పచ్చని వరి పంట వేసి సాగు చేసుకునే రైతన్నకు పంటను నష్టపరిచి కష్టం వాటిల్లో చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ప్రత్తిపాడు మండలం, చివశంకర్లపూడి గ్రామ కాపురస్తుడు,సబ్బీ సూరన్న కుమారుడు సబ్బి వెంకట్రావు సమస్కరించి, దాఖలు చేసుకున్న రిపోర్టు విన్నపములు ప్రకారం నేను వ్యవసాయ కూలిపనులు చేసుకుంటూ నాకుటుంబాన్ని పోషించుకుంటూవుంటాను. లంపకలోవ గ్రామంలో స.నెం.118-2 రీస.నెం.227-2రులో సుమారు3 ఎకరాల 93 సెంట్లు వ్యవసాయ భూమి దళే సూరిబాబు భార్య అయిన దళే పార్వతమ్మ వారు సంపూర్ణ స్వాధీన హక్కుడుక్తములలో కలదు. అయితే ఈ భూమిని సబ్బి వెంకట్రావు ఎంతో నమ్మకంగా దగ్గరవుండి వ్యవసాయం పనులు చేయిస్తూన్నారు. ప్రస్తుతం దళీ పార్వతమ్మ అనారోగ్యరీత్యా పొలంలోనికి అప్పుడుఅపుడు వస్తూవున్నారు. వారు వచ్చినప్పుడు వ్యవసాయానికి కావలసిన పెట్టుబడి నాకు యిస్తూ వుంటారు. ది.20-09-2022 తేదీని నేను ఉదయం నుండి సాయంత్రం గం 3-00 ని?వరకూ వ్యవసాయం చూసుకుని నేను తన స్వగ్రామమైన చినశంకర్లపూడి గ్రామం వెళ్లిపోయిన నేపథ్యంలో. యింటివద్ద వుండగా సుమారు గం5-00 ని: సమయంలో, కిర్లంపూడి మండలం, వీరవరం గ్రామ కాపురస్తులు అయిన అడపా తలుపులమ్మ, అడపా జోగ అమర్ గంగాధర్, పంది ఏసుబాబు, మొదలగువారు దొంగతనంగా నువ్వు వ్యవసాయం చేస్తున్న దలే పార్వతమ్మ భూమిలోనికి వెళ్లి, ఊడ్చియున్న మళ్ళలోనికి దిగి, ఊడ్పు చనిపోయేట్లు మందుపిచికారిచేస్తున్నారనిమరియు ఇంకొంత ˊమంది ఊడిచ్చిన ఊడ్పును కాళ్ళతో తొక్కుతున్నారని పి. జగన్నాధపురం గ్రామ కాపురస్తురాలు అయిన మొయ్యేటి నాగమణి భర్తఅప్పారావు నాకు ఫోన్ చేయగా, నేను, మొయ్యేటి నాగమణి, మొయ్యేటి తాతయ్య పార్వతమ్మ గారి పొలంవద్దకు వెళ్ళగా అక్కడ అడపా జోగ అమర్ గంగాధర్, పంది ఏసుబాబు, అడపా తలుపులమ్మ, యీ తలుపులమ్మ చెల్లెలు, తలుపులమ్మ చెల్లెలి కుమారుడు, కుమార్తె మరియు ఇద్దరు మొత్తం ఎనిమిది మంది వరి చేసు చనిపోయేట్లు మందు పిచికారి చేస్తూ, ఊడ్పులు కాళ్ళతో మట్టిలో తొక్కివేస్తూ, గట్లు కూడ పంటలు ఇక పండకూడదనే ఉద్దేశ్యంతో పొరలతో వెడల్పుగా నరికివేస్తూ వుండగా మేము ఇదేం అన్యాయం, అన్యాయంగా, ఆక్రమంగాను, దౌర్జన్యంగా, దొంగతనంగా నేను వ్యవసాయం చేయిస్తున్న భూమిలో ప్రవేశించి పంట చంపడం, పాడుచేయడం ఏంటిని అదుగగా సదరు అసామీలు మాపై కత్తులు, కర్రలు చూపిస్తూ,మాఅంతుచూస్తామని, మీమ్మల్ని చంపుతామని భయభ్రాంతులకు గురిచేసి, సుమారు 2 ఎకరాల ఊడ్పువరకు కాళ్ళతో త్రొక్కి మందు పిచికారి చేసి పాడుచేసినారు. యిదివరలో గట్టుమీద వున్న ఆకు దొంగతనంగా పట్టుకునిపోయినారు. మరల యీరోజున ఈ విధంగా వచ్చివారు పంటకు కలుగజేసిన నష్టం సుమారు రూ. 1,00,000/-లు వుంటుంది.

సదరు వ్యక్తులు అందరూ ఏ సమయం లోనైనా నన్ను, నా కుటుంబాన్ని చంపుతామని హెచ్చరించినారు. ఈలోగా చుట్టు ప్రక్కల వారు రాగా వారు పారిపోయినారు. అని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఎస్.ఐ. పోలీసులు పై విషయములు పరిశీలించి, పై ఆసామీలపై చట్టరీత్యా తగు న్యాయవిచారణ జరిపించి, నాకు నేను పరిరక్షిస్తున్న భూమికి రక్షణ కలిపించవలిసిందిగా మరియు పై వ్యక్తుల వలన నాకు, నా కుటుంబానికి ఏవిధమైన ప్రాణహాని లేకుండా నన్ను రక్షించవలసిందిగా కోరుచున్నాను అని సంబంధం ఫిర్యాదును పోలీసు ఉన్నతాధికారులకు అందజేసినట్లు ప్రత్తిపాడు మీడియాకు వివరించారు.

# కన్యకాపరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**అంబాజీ పేట, మేజర్ న్యూస్ :** బస్టాండ్ వద్ద వేంచేసియున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ఈ నెల 26 నుండి వచ్చే నెల 5వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు శ్రీ వాసవీ వైశ్య సంఘ సభ్యులు తెలిపారు. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవ శుభపత్రికలను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ దశరా సందర్భంగా అమ్మవారికి ప్రతీ రో జు ప్రత్యేక అలంకరణలు చెరయడం జరుగుతుందని తెలిపారు. 26న శ్రీ కన్యకాపరమేశ్వరిదేవి, 27న శ్రీ గాయిత్రిదేవి, 28న శ్రీ అన్నపూర్ణదేవి, 29న శ్రీ లలితాదేవి, 30న శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి, 1న శ్రీ సరస్వతి దేవి, 2న శ్రీ మహాలక్ష్మి దేవి, 3న శ్రీ రాజరాజేశ్వరిదేవి, 4న శ్రీ మహిషాసురమర్ధని, 5నశ్రీ విజయదుర్గాదేవి అలంకారములు అమ్మవారికి చేయనున్నట్లు తెలిపారు. 8వ తేదీ మధ్యాహ్నం అమ్మవారి ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి సాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కాజా వెంకట సుబ్రహ్మణ్యం, కోశాధికారి అప్పన మణికంఠ



సీతారామ్, కన్వీనర్ అప్పన వాసు, గ్రంధి శ్రీను, గెల్లి సంతోష్, కొప్పురావూరి రాజేష్, నిట్టాల సాయి, పెదమల్లు శ్రీ నివాస వెర్రియ్య గుప్త తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయడమే లక్ష్యం

**-అవినీతిని సహించం**

**-బి.జె.పి.నాయకులు పాయం వెంకయ్య**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అవినీతిపై పోరాటం చేస్తూ ప్రజాపోరు యాత్ర చేస్తున్నామని బి.జె.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య స్పష్టంచేశారు. గురువారం పోరుయాత్రలో భాగంగా విలీన మండలాల్లో దృష్టి సారించి సమస్యల పరుస్కారానికి నివేదిక తయారు చేస్తున్నామన్నారు. కూనవరంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయడానికి, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నిర్వశిత ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నరేంద్రమోడీ ప్రభంజనం రాబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో రాష్టంలో ఒకే ప్రభుత్వం అధికారంలో ఉంటే ఏపనైన త్వరితగతిన పూర్తి స్థాయిలో జరుగుతుందని రాష్ట ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని త్వరలో నిశ్శబ్ద విప్లవం రాబోతోందని ఆయన చెప్పారు. పోలవరం నిర్వాసితులు అనేక రకాలుగా అన్యాయానికి గురయ్యారని, ఇప్పటికైనా సర్వే నిర్వహించి నిర్వాసితులకు పునరావాసం, ఆర్&ఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ విస్తరిస్తోందని, ఇది శుభ పరిణామమని ఆయన తెలిపారు. రాబోవు2024 ఎన్నికల్లో అద్భుతం జరగబోతోందని రాష్ట్రంలో, జిల్లాల్లో, డివిజన్లలో,మండలాల్లో గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ విక్టరీ క్రీయేట్ చేస్తోందని ఆయన అన్నారు. పోరుయాత్రలో భాగంగా గ్రామాల్లో ప్రజలు బి.జె.పి.పార్టీకి బ్రహ్మరధం పడుతున్నారని ఆయన చెప్పారు. ఈ పోరుయాత్రలో బి.జె.పి.గిరిజన మోర్చా రాష్ట్ర కోశాధికారి బి.భారతి,నోముల రామారావు, ఉయికా రత్నం, కడుపు వెంకట రమణ, ఇందారపు ప్రసాద్, సొంది నాగేశ్వరరావు, మడకం జానయ్య, ముత్యాల రాంబాబు, సన్యాసి మల్లయ్య, కడుపు రాజు, కడుపు రామకృష్ణ, తదితరులు హాజరయ్యారు.

# మండలంలో పలు సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన జెడ్‌పిటిసి జ్యోతి



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో అపరిష్కృతంగా వున్నపలు సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు స్థానిక జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి బుధవారం రంపచోడవరంలో వినతి పత్రం అందజేశారు. సమస్యలు తక్షణమే పరిష్కరించి గిరిజన ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలనిఆమె విజ్ఞప్తి చేశారు. రాజవొమ్మంగి మండలంలో జడ్డంగి నుండి భీమవరం తారురోడ్ నందు అసంపూర్తిగా మిగిలిన గొబ్బులమడుగు1కి మీ ఘాట్ రోడ్ నిర్మాణంచేపట్టాలని, దూసరపాము నుండి కింద్ర ఆర్‌అండ్‌బి రహదారిలో నెల్లిమెట్ల వద్ద చిన్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం,జడ్డంగి నుండి గొంటువానిపాలెం (వయా వంచంగి)ఆర్ అండ్ బి రోడ్ శిధిలావస్థకు చేరుకోవడంతో పునర్నిర్మాణం కొరకు, మండలంలో సంక్షేమ పథకాలుఅర్హత కలిగిన వారందరికీ అందించాలని,కులాధ్రువీకరణపత్రం లేకుండా వితంతు పించన్ అందించాలని, గతఏడాది మాదిరిగా వాల్మీకులకు చేయుత అందించాలని,సంక్షేమ పథకాలు కు అన్ని అర్హతలున్నా సిక్స్ స్టెప్ వ్యాలిడిటీ .లోవచ్చిన పొరపాట్లను సరిచేసి అర్హులకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, కాంట్రాక్ట్ బేసిక్ పై పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని,మండలంలోని 300మంది గిరిజన బాలికలకు ఉన్నత విద్యను అందిస్తున్న జూనియర్ కళాశా ల నందు రన్నింగ్ వాటర్ పైప్ లైన్ నిర్మాణం,మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చెయ్యాలని, మండలంలో వాలంటీర్లకు ప్రకటించిన సేవామిత్ర అవార్డ్ ప్రైజ్ మనీ వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు కలెక్టర్ సా నుకూలంగా స్పందించిత్వరలో నే పరిష్కరించనునట్లు జెడ్‌పిటిసి జ్యోతి తెలిపారు.

# కట్టమూరు మీదుగా బస్ ఏర్పాటు చేసిన ఆర్టీసి అధికారులకు కృతజ్ఞతలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామంలో గురువారం ఆర్టీసి బస్‌ను గ్రామ సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం, ఉప సర్పంచ్ బండారు చంటిబాబు, ఎంపిటిసి నల్లల సూర్యకుమారి, గ్రామ వైసిపి అధ్యక్షులు నల్లల గోవిందు ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్ సౌకర్యం కల్పించిన రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మరియు పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబుకు, ఆర్టీసి అధికారులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకులు జి.రాము, టి.రాజాలు బస్‌కు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ గోకవరం డిపో నుంచి ఒక బస్, ఏలేశ్వరం డిపో నుంచి ఒక బస్ ఉదయం 7.30, 8.30 గంటలకు, సాయంత్రం 5.30, 6.30 గంటలకు కట్టమూరు మీదుగా వెళ్ళడం జరుగుతుందని, దీని వల్ల ఎంతోమంది వివిధ కళాశాలల్లో చదివే విద్యార్ధులతో పాటు వృద్దులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, వారు తెలిపారు.

# అనపర్తి అసెంబ్లీ సీటుపై గుసగుసలు

**అధిష్టానం చూపు ఎవరు వైపు**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పులివెందుల తర్వాత మరో పులివెందులగా పేరు ఉన్న ప్రాంతం అనపర్తి. అసెంబ్లీ ఎన్నికల్లో అనపర్తి నియోజకవర్గం నుండి ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఆనవాయితీగా కొనసాగుతూ ఉండడంతో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన రాష్ట్ర ప్రజలు అనపర్తి నియోజకవర్గం వైపే చూస్తున్నారు. ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు, రాజకీయ విశ్లేషకులు చెప్పడంతో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు అనపర్తి నియోజకవర్గంలో అధికారం వైసిపి అభ్యర్థి విషయమై పలు ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఈ నియోజకవర్గంలో రెడ్డి సామాజి వర్గానికి చెందిన వారే రాజకీయంగా చక్రం తిప్పే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఏ పార్టీ అయిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకుడికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అధికార పార్టీ విషయాని కొస్తే పార్టీలోనే కొనసాగుతూ ద్వితీయ స్థాయి నాయకులుగా ఉన్న ఒక మండల స్థాయి ప్రజాప్రతినిధి బంధువు అనపర్తి వైసిపి సీటును ఆశిస్తున్నట్టు, అనపర్తి నియోజకవర్గం లో విజయం సాధించేందుకు తనకు అన్ని రకముల బలములు సమృద్ధిగా ఉన్నాయని అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తూ తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్టు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఒక మాజీ ఎమ్మెల్యే కుమారుడు కూడా అనపర్తి సీటుపై కన్నేసి ఏదో విధంగా వైసీపీ సీటు దక్కించుకోవాలనే విశ్వ ప్రయత్నం జరుపుతున్నట్లుగా వాడి వేడిగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ ప్రయత్నంలో భాగంగా అధిష్టానాన్ని కలిసినట్లుగా తెలుస్తుంది. మండలంలోని మహేంద్రవాడ గ్రామానికి చెందిన రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అనపర్తి నుండి పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఊహాగానాలు వెలువడినప్పటికీ ఇచ్చాపురం నియోజకవర్గనికి పార్టీ ఇన్చార్జిగా "కాయల"ను నియమించడంతో ఆ ఊహాగానాలకు తెర పడిందనే చెప్పవచ్చు. ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి నియోజకవర్గన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తూ అవినీతిరహిత పాలన అందిస్తూ అధిష్టానం దృష్టిలో మంచి గుర్తింపు పొందారు. వైద్యరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తి డాక్టర్ రెడ్డి. నిరంతర ప్రజా సేవలో ఉండడంతో వైద్య వృత్తికి పూర్తిస్థాయిలో సమయం కేటాయించకపోవడంతో కొంతమంది ప్రజలు అసహనానికి గురవుతున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాజకీయ కుటుంబీకుల నుండి వచ్చిన రాజకీయ అనుభవం కలిగిన ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి సతీమణి సత్తి ఆదిలక్ష్మిని ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దింపడం బావుంటుందని కొంతమంది నాయకుల అభిప్రాయమట. అయితే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ నుండి సుమారు 55 వేల పై చిలుకు మెజార్టీతో విజయం సాధించిన ప్రస్తుత ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి కే 2024 ఎన్నికల్లో కూడా సీటు దక్కడం, విజయ డంకా మోగించడం ఖాయమంటూ ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు ఢంకా బజాయించి చెప్తున్నారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసిన వైసీపీ నుండి అనపర్తి సీటు ఎమ్మెల్యే సత్తి కే దక్కుతుందని, ప్రతిపక్షాన్ని దీటుగా ఎదుర్కోగల సత్తా ఉన్న నాయకుడు, విజయకేతనం ఎగరవేసే నాయకుడు డాక్టర్ రెడ్డి అని, పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యే అభిమానులు అంటున్నారు.

## ఏరియా ప్రభుత్వ హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ వీరభద్రుడుని నియామకం అభినందనీయం

**– వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు తొగరు మూర్తి**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్గా పనిచేస్తున్న డాక్టర్ బి.వీరభద్రుడు ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ ప్రమోషన్ పొంది బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు తొగరు మూర్తి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ నందు జరిగిన సమావేశంలో తొగరు మూర్తి మాట్లాడుతూ ఇప్పటివరకు హాస్పిటల్లో పనిచేసిన డాక్టర్ ప్రవీణ్ కరోనా వైరస్ సమయంలో వందలాదిమంది పేషెంట్లకు ధైర్య సాహసాలతో పనిచేసే ప్రాణాలు నిలబెట్టారని తెలిపారు. డాక్టర్ ప్రవీణ్ మిగతా డాక్టర్ల సమన్వయంతో, సిబ్బంది సహకారంతో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి కి ఎంతో మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి నియోజకవర్గం నుంచి కాకుండా అనేక ప్రాంతాల నుంచి వైద్య సహాయానికి ఎంతో మంది పేదలు వస్తుంటారని వారికి మెరుగైన వైద్యం అందించి ఏరియా ఆసుపత్రి కి మంచి పేరు తీసుకురావాలని తొగరు మూర్తి తెలిపారు. ఈ సమావేశంలో జి. వరప్రసాద్, సీనియర్



అసిస్టెంట్ సూర్యకుమారి,గణేష్, అర్.జయప్రద స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే సంస్మరణార్థం సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే కులవ్యవస్థ కు వ్యతిరేకంగా స్థాపించిన సత్యశోధక్ సమాజ్ వారోత్సవాలు గత 10సంవత్సారాలు నుండి నిర్వహిస్తున్నామని బీసీ సేన అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు తెలిపారు. ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని కార్యక్రమాల నిర్వాహకుడు,నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు తెలిపారు. ఈనెల 24వ తేదీన ద్రాక్షారామలో మహత్మ జ్యోతిరావు ఫూలే సావిత్రీబాయి పూలే విగ్రహాలు వద్ద కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కుల మతాలకు అతీతంగా,పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే కులవ్యవస్థకు వ్యతిరేకంగా స్థాపించిన సత్యశోధక్ సమాజ్ వారోత్సవాలు గత 10సంవత్సారా లు నుండి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని కార్యక్రమాల నిర్వాహకుడు, నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు తెలిపారు. ఈనెల 24వ తేదీన ద్రాక్షారామలో మహత్మ జ్యోతిరావు ఫూలే సావిత్రీబాయి ఫూలే విగ్రహాలు వద్ద కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి కుల మతాలకు అతీతంగా,పార్టీలకు అతీతంగా అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే కులవ్యవస్థ కు వ్యతిరేకంగా స్థాపించిన సత్యశోధక్ సమాజ్ వారోత్సవాలు గత 10సంవత్సారాలు నుండి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని కార్యక్రమాల నిర్వాహకుడు,నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు తెలిపారు. ఈనెల 24వ తేదీన ద్రాక్షారామలో మహత్మ జ్యోతిరావు పూలే సావిత్రీబాయి పూలే విగ్రహాలు వద్ద కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కుల మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాగేశ్వరరావు కోరారు.

## ఓపెన్ స్కూల్ వన్డే ఓరియంటేషన్ ట్రైనింగ్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఓపెన్ స్కూల్ వన్డే ఓరియంటేషన్ ట్రైనింగ్ క్లాస్ రంపచోడవరం పిఎంఆర్సిలో గురువారం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ పి రమేష్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. జోనల్ కోఆర్డినేటర్ సిహెచ్. చినబాబు దొర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అడ్మిషన్స్ 2022-23 ప్రణాళిక గురించి వివరిం చారు. అలాగే ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఓపెన్ స్కూల్ 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రోస్పెక్టస్ మరియు పాంప్లెట్స్ మరియు ఓపెన్ స్కూల్ పోస్టర్స్ ను డిస్ట్రిబ్యూషన్. చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం డివిజన్ ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్స్ అందరూ పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి పోలీసులు వాహన తనిఖీలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని లబ్బర్తి జంక్షన్ వద్ద రాజవొమ్మంగి పోలీసులు వాహన తనిఖీలు చేశారు. గురువారం సాయంత్రం ఎస్ఐ గోపి నరేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలను విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ నెల 21 నుండి 27 వరకు మావోయిస్టు వారోత్సవాలు నేపధ్యంలో నర్సీపట్నం నుండి ఏలేశ్వరం వైపు వచ్చిపోయే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు ఎస్ఐ గోపి నరేంద్ర ప్రసాద్ తెలిపారు.

# బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరణ

**-సి.పి.ఎం.పార్టీ జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ**



**విఆర్ పురం, మేజర్ న్యూస్ :** పోలవరం పోరు యాత్ర బహిరంగ సభ వాల్ పోస్టర్లను గురువారం రేఖపల్లి లోని సి.పి.ఎం.పార్టీ కార్యాలయంలో సి.పి.ఎం.పార్టీ జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సి.పి.ఎం.పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26న కూనవరం మండల కేంద్రంలో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు సీ.పీ.ఎం.పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బి.వి రాఘవులు, మాజీ ఎం.పీ. మిడియం బాబూరావు, తదితరులు పాల్గొంటారని తెలిపారు.ఈ బహిరంగ సభకు విలీన ముంపు మండలాల నుండి నిర్వాసితులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎం.పీ.పీ. కారం లక్ష్మి, ఎం.పి.టి.సి. పూనెం ప్రదీప్ కుమార్, మాజీ ఎంపీపీ సున్నం నాగమ్మ, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, నాయకులు పంకు సత్తిబాబు గుండిపూడి లక్ష్మణరావు, కారం సుందరయ్య, వడ్లది రమేష్, కాంతారావు, పులి బొజ్జి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

